
ఇంతయిల్లు-సంతగోల
నిర్మాతలు కె. కమలాకరరావు ఆనంద్
నిర్వహణ: ఏ. దయానంద్ రావు B.Sc. LLB

న టీ న టు లు :

రాజబాబు, శరత్‌బాబు, చంద్రమోహన్, నాగభూషణం,

గిరిబాబు, మోహనరావు, బాలకృష్ణ, కె. కె శర్మ, కిశోర్,

చిట్టిబాబు, పొట్టిప్రసాద్, శ్యాం, అప్పారావు

రమాప్రభ, ప్రభ, జయమాలిని, నిర్మల

అ తి థి న టు లు :

అల్లు రామలింగయ్య, ధూళిపాళ్ల, పి. ఆర్. వరలక్ష్మి

మరియు

స త్య నా రా య ణ

శ్రీ రామకృష్ణా - విజయవాడ-2.

కథాసంగ్రహం

రవి కాలేజీలో ఎం. ఏ. చదువుతున్నాడు. వాళ్ల నాన్న మధుసూధనరావుకు ఒక్కగానొక్క కొడుకు.

రాజు, మోహన్, బేబీ అనబడు బాబూరావు రవి స్నేహితులు. ఆ వూళ్ళోనే రాజు స్పోర్ట్సు కంపెనీలో సేల్సుమన్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. మోహన్ ఒక కంపెనీలో మేనేజర్. బేబీ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. వీళ్ళు ముగ్గురూ రవి యింట్లోనే వుంటూ రవికితోడుగా జాలీగా కాలం గడుపుతున్నారు. ఆ యింట్లో ఈ నలుగురు బ్రహ్మచారులు.

ఆడామగా కాని వంటచేసే పాపారావు తప్ప మరెవ్వరూలేరు. రవికి పరీక్షలైపోయాయి. శెలవులిచ్చారు. రవి తన మిత్రుల్ని పిల్చి తానీ సెలవులకి ఊటీ కలిసిపోదామని మిగతా ముగ్గుర్నికూడా ఆఫీసులకు శెలవుపెట్టి రావాలనీ చెప్తాడు. అంతా ఉత్సాహంగా సరే సరే అనుకున్నారు.

ఒక్కొక్కరూ ఒక్కొక్క వంకతో శెలవు సంపాదించారు. పాపారావుని ఊరికి పంపించారు చుట్టం చూపుగా వచ్చి చూసిపోయే తండ్రితో తమ ప్రోగ్రాం చెప్పి అనుమతి తీసుకున్నారు.

భోజనం వడ్డించుకుని మిత్రులందరూ కూర్చున్నారు. వున్నట్టుండి బేబీ వెర్రికేకవేశాడు. ఒక నీడ ఏదో గదిలో దూరిందంటూ వొణికిపోయాడు. ఒకరు దెయ్యమన్నారు! మరొకరు దొంగన్నారు! మొత్తానికి ధైర్యంచేసి తలుపు తెరిచిచూస్తే ఆగదిలో ఒక అందమైన అమ్మాయి వొణికిపోతూ నిలబడింది! తానొక అనాధననీ అపాయంలో వున్నాననీ కొన్నాళ్ళీ యింట్లో ఉండనివ్వమనీ అంతకన్నా మరేవివరాలు అడగొద్దని ప్రాధేయపడింది! ఆమెపేరు జానకి! జాలిపడి మిత్రులంతా ఏకగ్రీవంగా అభయమిచ్చారు. ఆశ్రయమిచ్చారు.

ఎవరికీ ఆ రాత్రి నిద్రపట్టలేదు. ఎవరికి వాళ్లు ఆ అమ్మాయి తననే ప్రేమించాలని ఆశపడ్డారు.

తెల్లవారింది మొదలు పోటీపడి ఆమె హృదయాన్ని ఆకట్టుకోవాలని విశ్వప్రయత్నం చేశారు. జానకి బేబీని బాబాయిగా భావించింది. దాంతో అతను ఆశ వదులుకున్నాడు! జానకి ప్రవేశంతో ఆ ఇంట్లో మొదటి వింత ప్రారంభమయింది.

ఒకరోజు రాత్రి వాకిట్లో ఒక పసిబిడ్డ ఏడుపు వినబడింది. ఆ బిడ్డ చేతుల్లో ఉత్తరం చదివి చూడగా, బేబీ ఎవరో అమాయకురాల్ని మోసగించి వదిలేయగా పుట్టినవాడని తేలింది! అంతా ఆశ్చర్యపోయారు. బేబీ నెత్తీ నోరూ మొత్తుకుని ఏ పాపమూ ఎరగనని ఎంత చెప్పినా ఎవరు నమ్మలేదు. జాలిగుండెగల బేబీ ఆ బిడ్డను తన బిడ్డగా ఆ యింట్లో పెంచుకోక తప్పలేదు. ఆ బిడ్డ రాకతో రెండవ వింత ప్రారంభమయింది.

ఒకనాడు రాజు డొక్కుకారు చెప్పకుండా ఆగిపోయింది. రాజు బస్సులో ఇంటికి బయల్దేరాడు బస్సులో ఒకవృద్ధురాలి ప్రక్కన కూర్చున్న ఒకయువతి వెర్రిగా అతనివంకే చూస్తూ అతనితోపాటు బస్సుదిగి నీడలా వెంబడించింది. రాజుతోపాటు ఇంట్లో ప్రవేశించింది. ఎవరని అడిగితే 'నాథా' నేను నీరాణిని నన్ను మరచితిరా! అంటూ రాణీ ఠీవితో అభినయాలు ప్రదర్శించింది. రాజుకు మతిపోయినట్టుగా అయింది .... ఇంతలో బస్సులో ఆమె ప్రక్కన స్త్రీ ఆమెను వెతుక్కుంటూ వచ్చింది! ఆమె తనకూతురు రాణి అనీ, ప్రమాదవశాత్తూ స్మృతిపోయి పూర్వజన్మస్మృతి వచ్చిందనీ కొంతకాలం ఆశ్రయమిస్తే ఆమెను అనుసరించి పోతూ నయంకాగానే వెళ్ళిపోతామనీ బతిమలాడింది! దయతో రవి సరేనన్నాడు! రాజు దెబ్బతిన్నాడు. రాణితో పడలేక వెర్రెత్తిపోతున్నాడు! దీంతో ఆ యింట్లో మూడో వింతతోపాటు సంతగోల ప్రారంభమయింది. రవి పేపరుచూసి—

"డాక్టరు మనఃశ్శాంతి' అనే పేరుగల ఒకగొప్ప మనఃశాస్త్రవేత్తను, మోహన్ ద్వారా పిలిపించాడు!

తొలిసారిగా మనఃశ్శాంతి సెక్రటరీని చూసిన మోహన్ మోజులో పడ్డాడు! మనఃశ్శాంతి తన సెక్రటరీ జయతో పాటు రాజీకి వైద్యం చెయ్యడానికి ఆ యింట్లో స్థిర పడ్డాడు. కంకరరోడ్డు వేసి కరెక్టురూట్ పట్టుకుంటావంటూ తన వెర్రితో అందరికీ వెర్రెత్తించాడు! ఎవరి మనసుకూ శాంతిలేకుండా చేశాడు మనశ్శాంతి! దీనితో రవిసదన్ "వింతయిల్లు-సంతగోల"గా మారింది!

జానకి పూర్వచరిత్ర ఏమిటి? ఆమె భయానికి కారణం ఏమిటి? ఆ బిడ్డ బేబీ బిడ్డదేనా?

కాకపోతే ఎవరిబిడ్డ? అక్కడికెలా? ఎందుకు చేరాడు? రాజీకి పూర్వజన్మ జ్ఞానంపోయి మామూలు మనిషి అయిందా? ఎలా అయింది? డాక్టరు మనః శ్శాంతి ఇంకా ఏంచేశాడు? జయా, మోహన్‌ల ప్రేమకు పర్యవసానం ఏమిటి? ఇంకా ఇలాంటి ఎన్నో సమస్యలూ సందేహాలు? వెండి తెరమీద

'వింతయిల్లు - సంతగోల'

చూసి తెలుసుకొని ఆనందించండి!



పాటలు

పాట 1

రచన : కొసరాజు

పాడినవారు : P. సుశీల,
S. P. బాలసుబ్రమణ్యం

పల్లవి : నీపై మోజు పున్నదిరా
అదరక బెదరక చెంతకురా !
కొమ్ములు తిరిగిన కుర్రాళ్లున్నా
నీకు నాకు జతకుదిరెను చూడు

చరణం సిగ్గును దులిపి చేయి చేయి కలిపి
నుచ్చటు దీర్చగ వెచ్చని కౌగిట చేర్చవా
అందంతో నను బంధించావు
బలేకిలాడివి రా ! రా ! నువురా ! ॥నీపై॥

జగతిని మానవ జన్మమెత్తినది
ప్రేయసి నీకోసం
నీ నడకే వయ్యారం - నీ నవ్వే సింగారం
ప్రేమను రుచి చూపవా !
సుందరి నువునను చూసిన కళ్ళతో
ఏ మగపురుగును చూడకే - చూడకే
సుభాషిణీ ... సహాసినీ
సుబాషిణీ ... సహాసినీ
వన్నెల చిన్నెల - వయ్యారి మయూరి
॥నీపై॥

అద్దంలాంటి నీచెక్కిలపై ముద్దాడకుండపోలేను
ఎదురుగావున్న పెదవుల -
చూస్తూవూరక పోలేను

వయ్యారిభామ సై సై అంటే -
వద్దనేవాడు వుంటాడా !
సొంపులు చెరిగే నా సోయగము
వర్ణించకుండ వుంటాడా ! ॥నీపై॥

పాట 2

రచన : గోపి పాడినవారు : S. P. బాలసుబ్రమణ్యం & పార్టీ

పల్లవి : థై థై థై థై థై థై అల్లరిబుల్లోడా
నువ్వెవరో నేనెవరో పోరాచిన్నోడా ॥థై థై॥

చరణం: కనలేదు పెంచలేదు మోస్తున్నాను
నువు కన్నావో పెంచావో గతజన్మ నన్ను
సుడిగాలి కెరటంలా నువ్వొచ్చావు
నినుచూసి మేఘంలా కరిగాను ॥థై థై॥

చరణం: ముసిముసిగా నవ్వాల పసిడినవ్వులు
ఏమైనా చివురించే మొలకనవ్వులు
నవ్వైనా ఏడ్పైనా పాపలకే అందం
పాపాయే దైవానికి ప్రతిరూపం ॥థై థై॥

పాట 3

రచన : గోపి పాడినవారు : S. P. బాలసుబ్రమణ్యం & ఆనంద్

పల్లవి : సొగసులో కొత్తదనం

వలపులో కమ్మదనం
చూసాము నీ కళ్ళలోనా ॥సొగ॥
చిరునవ్వే చీరగా....
నునుసిగ్గే రైకగా....
కలహంసలా, కదిలే కోర్కెలా
నా కలలందు కనులందు
కొలువైనావు
ల ల ల ల ల ॥సొగ॥

నీ మనసే ఇల్లుగా
నీ చూపే దివ్వెగా
నివసించనా హాయినివసించనా
నీ ఎదపైన తలదాచి నిదురించనా ॥సొగ॥

పాట 4

రచన : డా॥ సి. నారాయణరెడ్డి
పాడినవారు : P. సుశీల & S. P. బాలసుబ్రమణ్యం

పల్లవి : చీకట్లో గుసగుసలు పాతరకం
అవుట్ ఆఫ్ డేట్
పగలే పకపకలు కొత్తరకం
అప్ టు డేట్
విశ్వాభిరామా - ప్రేమించుకుందామా

చరణం : చేసినబాసలు ఎన్నడు మరవొద్దు..
వేసిన బంధం ఎప్పుడు విడవద్దు....
ఒకే ప్రాణమై ఒకేధ్యానమై
కలిసివుందామా ॥విశ్వా॥

చరణం : అందిన పెదవీ మళ్ళీ అందాలి
చిందిన తేనెలు మళ్ళీ చిందాలి
ఒకే జంటగా వలపువంటగా
కలిసి వుందామా ॥విశ్వా॥

పాట 5

రచన : దాశరధి పాడినది : L. R. ఈశ్వరి

పల్లవి : అ(వ)నాటి ఘూంచాల నేనే నారాజా !
నీ అందాల ప్రియురాలు నేనే
నాధా ! రా....వా ...

చరణం: కాళ్ళకు గజ్జెలు ఘల్లు ఘల్లనగా
దోసిలి పువ్వులు రారమ్మనగా
వాకిట నీకోసం నిలిచానురా !
కంటికి నిద్దురే రాదాయెరా !
ఓ నాధా ! రావా ! రా...వా...

చరణం: పందిరి మంచము రమ్మంటున్నది
కమ్మని ముద్దొకటి యిమ్మంటూవున్నది
మదిలోన ఎన్నెన్నో ఆశలు,
ఆశలు తీరాలి ఈ నాటితో
రావాలిరా ! రావాలిరా రా !

పాట 6

రచన : సి. నారాయణరెడ్డి పాడినవారు : p. సుశీల,
S. P. బాలసుబ్రమణ్యం

ఆమె : పల్లవి:
రాక రాక వచ్చినోడా
లేక లేక లేక మనసిచ్చినోడా
నిన్న యాడున్నావో మొన్నాయాడున్నావో
నచ్చినోడా ! యహా నచ్చినోడా ॥నిన్నా॥

అతను: చరణం:
తానీషా పిలిస్తే గోలకొండకు
వెళ్ళొస్తినే

ఆమె : గోలకొండ కెళ్ళొస్తివో ! ఏ
పూలవాడ కెళ్ళొస్తివో

కోనేట్లో మునిగొస్తివో ! ఏ
కొంపలో ఏం జేస్తివో ॥నిన్నా॥

చరణం: అతను : } షాజహాన్ కబురుచేస్తే
తాజ్ మహల్ చూసొస్తినే

ఆమె : తాజ్ మహల్ చూసొస్తివో ! ఏ
తాటితోపు గాలిస్తివో !
తందనా లాడొస్తివో ! పరువు
తాకట్టు పెట్టొస్తివో ॥నిన్నా॥

పద్యం 1

రచన : అప్పలాచార్య పాడినవారు : తిలకం

నే కరవాలమున్ గొనిర
ణాంగణ మందు సివంగినై మహాః
భీకర ఘోర దారుణ గ
భీర విరోధి వినాశదీక్షతో
శాకినీ ఢాకినీ విలయశక్తులమించు
జయంబుతో ! భళా
డాకను జూపగా వినవె
టక్కరి మాటలికేల స్వామిరో !

పద్యం 2

రచన : అప్పలాచార్య పాడినవారు : తిలకం

వచ్చెటి నేను కూడ నిను ప్రాణసమానుని
వీడలేను నీ
వెచ్చటి కౌగినన్ వలదు వెళ్ళుము
వెళ్ళుమటంచు నెట్టినన్
వచ్చిన పెద్దలందరును వారె నె జాషిది
ఆడదాయనన్
చిచ్చునగెంతి బంతినలె శీఘ్రమె
కాలెద నీ శవంబుతో

*

సాంకేతిక నిపుణులు

మాటలు :	అప్పలాచార్య
సంగీతం :	బి. శంకర్
కెమెరా :	పి. దేవరాజ్, W.I.C.A.
కూర్పు :	వెంకటరత్నం
కళ :	తోట
స్టిల్స్ :	బోసా
దుస్తులు :	బాబూరావు

పబ్లిసిటి :	గంగాధర్
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ :	ఎస్.పి. వెంకన్నబాబు
అసోసియేట్ డైరెక్టర్స్ :	గాదిరాజు కేశవరావు
	యోగానంద్
అసిస్టెంట్ డైరెక్టర్స్ :	కృష్ణచైతన్య
	చక్రవర్తి చౌదరి

పంపిణీదారులు

ఆంధ్ర : తారకరామ ఫిలింస్

నైజామ్ : శ్రీ తారకరామ ఫిలింస్

సీడెడ్ : నవభారత్ ఫిలింస్


కమలా ప్రభ సమర్పించు
కరుణా చిత్ర
సంగీతం: బి. శంకర్
మాటలు: ఉప్పలాచార్య
ఆర్ట్: తోట
కూర్పు: వెంకటరత్నం
రఘురామా ఫిలింసు
నవభారత్
శ్రీసీతారామా ఫిలింసు